

# నాకు నువ్వూ నీకు నేనూ

అవసరాల రామకృష్ణారావు

చిక్కగా అల్లుకున్న తురాయిచెట్టు నీడకింద, చల్లచల్లని గాలులు వీస్తున్న చెరువుగట్టున కూచున్నాను. అయితేనేం, నేను కూచున్న సిమెంటు బెంచీలో ఎంత మార్పు వచ్చిందో నాలోనూ అంతే. పొరపాటు, అలా నిశ్చలంగా ఉండిపోగల శక్తే ఉంటే క్షణక్షణం నా బుర్ర వేడెక్కిపోడం దేనికి!

అయినవారందరికీ కొద్దిసేపైనా దూరంగా ఉండి అన్నీ మరచిపోదామని ఈ చోటుకి వచ్చాను. అదీ పొరపాటే. ఆ ఆలోచనలు నన్ను విడిచాయా! అన్నిటికన్న చిత్రమేమిటంటే నేను ప్రస్తుతం పరిగెత్తి పారిపోదామనుకుంటున్నది నా ప్రాణమిత్రుడినుంచి! అందులో అలాంటి ఇలాంటి సందర్భంలో కాదు. నామటుకు నేను 'ఒరే, పీకలు తెగిపోయే పని ఒకటి నీవల్ల చక్కబడవలసి ఉంది, వెంటనే రా తెక్కు' అనే ధోరణిలో ప్రత్యేకించి పిలిపించి కొంపకి కొరివి తెచ్చిపెట్టుకున్న వ్యవహారం యిది!

అవును, అలాగే ఉంది విశ్వం పోకడం. వాడిలో మార్పు వస్తుందని ఆశించడమేమిటే బుద్ధితక్కువ కాకపోతే! వచ్చిం దగ్గర్నుంచి ఒక్కలా ఉంది వాడి ప్రవర్తన. ఎందుకు పిలిపించావో చెబితే మాత్రం ఏడుపుమొహం పెట్టుకుని విన్నాడు, అదెంత కాదు! అంతే, మరి ఆ ఊసెత్తడు. 'ఏంరా మా అబ్బాయితో ఆ విషయం గట్టిగా చెప్పేవా?' అంటే

తప్పనట్టు, కాదంటే దబాయిస్తే నవ్వి ఊరుకుంటాడు. పాపం తీరుబడి లేదు కాబోలు!

నిజమే, వాడెక్కడ తీరుబడిగా ఇలా ఈ చెరువు ఒడ్డుకి వచ్చేముందు నేను జాగ్రత్తగా గమనించాగా, ఎంత ఊపిరి సలపకుండా ఉన్నాడని! పెరట్లో పిల్లలందరూ ఏదో ఆడుకుంటున్నారు. క్రికెట్ కాబోలు, కర్మ! వికెట్ల బదులు పెద్ద పీట ఒకటి నిలువుగా గోడకి జార బెట్టారు. కొబ్బరిమట్ట బ్యాటుగా ఉపయోగిస్తున్నారు. గుడ్డతో ఉండచేసి గట్టిగా చుట్టబెట్టి నాలుగు కుట్లు వేసి మా ఫ్రెండుగారే బాల్ తయారు చేశాడు. ఇంక ప్లేయర్సు విషయవి అడగరేం? పొరుగింటి యిద్దరు అత పిల్లలు, పది పన్నెండేళ్ల వాళ్లకూడా ఛాన్సు యిచ్చారు. అక్కడితో ఊరుకున్నా అదో మోస్తరు. వాళ్లతో కొచ్చిన ఆరేళ్ల తమ్ముడు తమా ఆడతానని ఏడిస్తే వాణ్ణి 'పులుసులో ముక్క' చేసి అప్పుడప్పుడు వాడిచేత కూడా బ్యాట్ పట్టిస్తున్నారు. అసలు ఆ చిన్న పిల్లాడి పేచీ కంటె మా విశ్వం అల్లరే ఎక్కువగా వినిపిస్తోంది. మా అమ్మ ఆరేసుకున్న పంచెలు మయిలబడి పోయాయి. ఎండబెట్టిన మాగాయ ముక్కలు సగానికి సగం తరిగిపోయాయి. ఆవిడ గోల కంతు లేదు. అయినా అంత కన్న ఎక్కువగా హడావిడీ గొడవా చేస్తున్న మా విశ్వం గొంతుకని చెప్పుకోవాలి. పరేపరి మా సూర్యం, వాడి ఫ్రెండ్సూ వాళ్లవరికీ ఒంటిమీద తెలివి ఉన్నట్టే లేదు. అందరూ కలిసి యిల్లు తీసి పందిరేస్తున్నారు. పిల్లలతో కలిసిపోయి యింతలా గంటలు గంటలు గడపడం యీ వయసులో మా విశ్వానికే చెల్లింది. లేకపోతే, మొన్న క్షీరాబ్ధి ద్వాదశికి నాకే నలభైతొమ్మిది వెళ్లాయి, నా కంటె ఏడాదిమీద మూణ్ణెల్లు పెద్ద వాడు. ఇంకా చిన్న కూచిననుకుంటు న్నాడు కాబోలు.

మరో అప్పుడయితే వాడింకో అంతగా ఆడినా పాడినా నేను లక్ష్యపెట్టే వాణ్ణి కాను. మా సూర్యంగాణ్ణి ఓ దారిలో పెట్టే శక్తి లేక, పోనీ చిన్నప్పట్నుంచీ మా కుటుంబాన్ని ఎరిగున్న వాడు కదా వచ్చి నాలుగు ముక్కలు చెబితే మా వాడు వినకపోతాడా అని ఆశించి పిలి పించాము. ఆ మధ్య మూడేళ్ల క్రితం మా మూడో అమ్మాయి జయప్రద పెళ్లయినప్పుడు విశ్వం మా యింటికి వచ్చి రెండ్రోజులున్నాడు. ఏవో కొత్త రకం పేక మేజిక్కులట. ఎవరికో ఏభై రూపాయిలు ఎరగా పెట్టి నేర్చు కున్నాట్ట. అవన్నీ మా విశ్వం చేసి చూపిస్తుంటే సగానికి సగం పెళ్లి పందిరి అక్కడే ఉంది! అదిగో ఆ శుభ ముహూర్తంలోనే మా సూర్యం విశ్వాన్ని గురువుగా స్వీకరించింది.

'ఒరే సూర్యం, ఎంత చెప్పినా నేనెందుకు గోలపెడుతున్నానో నీ చెవి కెక్కడం లేదు. పోనీ నా మాట చెప్పు. విశ్వాన్ని పిలిపిస్తాను. వాడెలా చెబితే అలా వింటావా?' అని అడిగాను.

'తప్పకుండా పిలిపించండి నాన్నా! ఆయన నామాట కాదనరని నాకింకా నమ్మకముంది!' అన్నాడు. ఈ జవాబుకి తట్టుకోలేక కొంతసేపు బాధపడినా 'ముందు వాణ్ణి రానియ్యి చెబుతాను. వాడూ పిల్లల్ని పెంచినవాడు, మంచీ చెడ్డా తెలిసినవాడు. ఇదిగో ఇదిరా బాబూ సంగతి అని చెబితే నామాట కొట్టి పారేస్తాడా' అనే ధీమాతో—

'విషయం వాడితో చెబుతాను. వాడెలా చెబితే అలాగే చేస్తానని నువ్వు మాట ఇస్తేనే వాణ్ణి పిలిపిస్తాను' అన్నాను.

'మీరూ అంతేగా!' అని మావాడు ఎదురు సవాలు వేశాడు. లోపల్నుంచి పెగుల్చుకు వస్తున్న కోపాన్ని బలవంతాన అణగదొక్కుకుని అన్నాను:

'ఎవరేనా అంతే. మాట తప్పేవో ఊరుకునేది లేదు. ఎక్స్‌ప్రెస్ ఉత్తరం రాస్తాను రేపే'

'అలా కాదు, వైరివ్వండి, యివాళే!' అని సలహా యిచ్చి మరీ నిష్క్రమించాడు మా జ్యేష్ఠుడు.

పెద్దవాళ్లకీ మొగాళ్లకీ మాటకి మాట జవాబిస్తే మహా ఒళ్లు మండు తుందనే ప్రాథమిక విషయాన్ని అర్జం టుగా పెడచెవిని పెట్టడంలో సాక్షాత్తూ వాళ్లమ్మ పోలిక యీ దుర్మార్గ [illegible] వాళ్లమ్మగారింటి పోలిక వచ్చింది గనక ఆమె గురించి నాలుగు ముక్కలు చెప్పుకోక తప్పదు.

'మన బంగారం మంచిది కాకపోతే కంసాల్ని అనుకోడం దేనికి!' అనే సామెత రోజుకి వందసార్లైనా జ్ఞాపకం చేస్తుంది. ఎంచేతంటె మా ఆవిడ పేరు బంగారమ్మ మరి! 'ఏ మొగుడూ లేకపోతే అక్క మొగుడే గతి అని ఊరికే అన్నారా?' అని నిమ షానికోమారు దెప్పుతుంది. కాపురానికి వచ్చిన ఆర్నెల్లు దాటకుండానే వాళ్లక్క పోతే బంగారమ్మని నాకిచ్చి చేశారు. భర్త ఎవరిచేత పల్లెత్తు మాటయినా పడకుండా చల్లాలనే పవిత్రమైన ఆశయంతో మా ఆడవాళ్లు నోచనినోము లేదు. అయితే పరోక్షంగానో ప్రత్యక్షం గానో ఆవిడచేత తిట్లు తినకుండా ఒక రోజయినా గడపడానికి ఈ మొగవాళ్లెవ్వ నోచుకో లేదు. అలాగే ఒకరోజా రెండ్రో జులా సుమారు ముప్పై ఏళ్లయి ఓ యింట్లోనే, కలిసే, కాపురం చేస్తు న్నాం. అలా దెబ్బలాడుకుంటూనే ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేశాం, మొగపిల్ల లకు చదువులు చెప్పించాం. ఇప్పటికయినా ఏమాటకామాటే చెప్పుకోవాలి, రాత్రిళ్లు దీపాలు ఆర్పిన తరువాత మేమిద్దరమూ రాజీకి రాని ఘట్టాలు బహు తక్కువ.

మొదట సూర్యం తర్వాత వరసగా నలుగురు ఆడపిల్లలు. ఆ తర్వాత ఇద్దరు మొగపిల్లలు. ఆఖరిది ఆడపిల్ల. ముగ్గురు ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేసి పంపించేశాను. నాలుగోదాని పెళ్లి వచ్చేసరికి అదో సమస్యయి కూచుంది. పెద్దలు యిచ్చిన ఆస్తంటూ ఉంటే అది హరాయించుకు పోయి అప్పు మిగిలింది. ఇది చూస్తే ఓండేళ్లై పెద్దమనిషై కూచుంది. రె అయిదేనా చేతో పట్టుకుంటే గాని దీని కన్నెచెర విడిపించే మార్గం కన బడడంలేదు ఆలోచించి చూస్తే అంతకు ముందు ఈ సూర్యంగాడి పెళ్లి చేసేస్తే మంచిదనిపించింది. పాతిక దాటింది వాడికి. పాతికకాదు ముప్పై దాటినా నాకేం చీమ కుట్టినట్టు ఉండక పోను గాని వాడు కట్నం తెస్తేగాని దీని పెళ్లయే విధానం కనబడలేదు ఓ విధంగా చూస్తే నాకు పెళ్లిచేస్తావా చెయ్యవా అని పీకలమీద

# నాకు నువ్వూ...

[illegible] వాడికి పెళ్లిచెయ్యక పో
వమే మంచిది. ఎంచేతంటే యిలా
పద్దెనిమిదీ వెళ్లో లేదో అలా స్టేటు
బ్యాంకిలో ఉద్యోగమయింది వాడికి.
ఓ ఏభై తన దగ్గరుంచుకుని మిగిలిన
అన్నివందలూ నా ఒళ్లోనే పోస్తాడు
వాడు. లేకపోతే యింత చిన్నఉద్యోగంలో
యిందరు పిల్లలతో ఇన్నికథలూ కార్యాలూ
నావల్ల ఔనా! కాని యిప్పుడీ నాలుగో
దాని పెళ్లికోసం వాడివిషయంలో తొందర
పడక మరో దిక్కు కనపడలేదు. అదిగాక
వే నడక్కుండానే అంతిస్తాం, యింతిస్తాం
అంటూ కబుర్లుపంపి కట్నందేటు పది
హేనువేల దాకా పెంచేశారు. ఇక వీడి
అభిప్రాయమా? కట్నం పుచ్చుకోడం
పుచ్చుకోకపోవడం కాదుట వాడి సమస్య.
అసలు యిప్పట్లో వాడు పెళ్లిచేసుకో
డుట!

ఓరోజాకోరోజా అమ్మాయి పెద్దదై
పోడం,'ఇంకెన్నాళ్లు వాణ్ణలా ఉంచేస్తారు
మహాప్రభో' అని యిల్లాలిగోల, దానికి
మా అమ్మ తాళం—నాకు ఊపిరి సలప
నిచ్చారుకాదు.

'ఈ శ్రావణంలో తిరపతి కొండమీద
ఈ కార్యం జరిపించెయ్యాలి' అన్నాను.

'అలాగే మీరందరూ వెళ్లిరండి,
నేనుమాత్రం రాను!' అన్నాడు సూర్యం.

ఎన్నిసార్లు అడుగు, ఎంతమందిచేత
చెప్పించు, ఇదిగో ఇదే వరస.

వివాహమంటె వాడికంత విముఖత
కలగడానికి కారణం ఎంతాలోచించినా
నాకు బోధపడ లేదు.

'వాడికెలా నచ్చజెప్పి చావాలో మనకి
తెలిసి అ ఘోరి స్తే గా!' అర్ధాంగి
రిమార్కు.

'పోనీ మనకి తెలిసి తగలడింది గదా,
చెప్పి గింజాకోరాదూ ఏమ్మైనా బోధ పడి
ఏడుస్తుందేమోను!' పూర్వాధికారి
జవాబు.

కుస్తీలాంటి ఈ సంభాషణ కురు
క్షేత్రంతో అంతమవడం మాయింట్లో
అతి స్వల్ప విషయం.

'ఒరే భద్రం యింకా చూస్తావేం,
బండీ అబ్బిని కేకెయ్యి ... యింకా
చూస్తారేం పిల్లలూ వెళ్లి బండిలో
చూచోక...రేకుపెట్టె లోపల పెట్టించ
వేమే సుందీ...ఇంకా ఏముందనీ యిక్కడ!
నా పుట్టింటారందరూ పూర్తిగా బుగ్గి
పోలేదింకా...పదండి పదండి మావయ్య
యింటికి...ఏవిటి అబ్బీ యింకా ఆలశ్యం
...తొందరగా తోలలేవూ ?'

ఈ ముప్పై సంవత్సరాలూ నాది
కాణీ అన్నది ఎరగనట్టూ, అది స్వతం
త్రంగా తన కాళ్లమీద నిలబడి తను
బతుకుతున్నట్టూ ఆక్షణంలో త్రికరణ
శుద్ధిగా నమ్ముతుంది బంగారమ్మ.
పెళ్లాంచేత విడిచిపెట్టబడిన వాళ్ల
అన్న ఒకడు నాలుగురోజాలకి వోమారు
తింటూ పాకలాంటి వో భవనంలో మా
ఊళ్లోనే ఉంటున్నాడు. చెల్లెలెప్పుడు
వచ్చినా అతనికి మహదానందమే. అది
ఉన్న ఆ కాస్సేపే అతగాడు యింత
సుష్టుగా తినేది. తన స్వశక్తిమీద, తన
కన్నవారిమీద యింత ఆత్మవిశ్వాసం
గల మా బంగారమ్మ ఆ యిల్లు చేరిన
అరగంట దాటకుండా 'నాన్న అమ్మ
పది రూపాయిలుంటే యిమ్మంటోంది'
అని ఏ సుందినో కబురు పంపేది! మూడో
రోజు దాటకుండా ఎలా వెళ్లిందో అలా
కొట్టుకొచ్చి 'మొగాడు ఎంతకేనా తెగించ
గలడుగాని జాలిపేగుల ఆడపీనుగని నావల్ల
ఔనా? వెధవలు యింకా బండిలోంచి
గెంతరేం? ఏం అబ్బీ ఏమిటా గంటక్కో
పనీ. రేకుపెట్టె దించలేదేం? పదండర్రా
లోపలికి మొద్దుమొహాల్లార' అంటూ
గృహప్రవేశం చేసేది.

'ఇంతకీ మన బంగారం మంచిది
కానప్పుడు...'

'...ఆఁ తమరి నసుగుడు నా చెవిని
పడక పోలేదు. ఏం చేస్తాం ఏ మొగుడూ
లేకపోతే...'

ఇదిగో యిలాంటి ఆడది యింట్లో
లేని వో సందర్భంలోనే విశ్వంగాణ్ణి
పిలిపించడం జరిగింది. సూర్యాన్ని దారిలో
పెట్టడం మాట దేవుడెరుగు, విశ్వాన్ని
ఎలా దారిలోకి తీసుకురావడమో నాకర్థమై
చావడం లేదు !

విశ్వం పెళ్లినాటి ముచ్చట్లు, అబ్బో
ఎన్నేళ్లమాట ... అయితేనేం యిప్పటికి
కళ్లకి కట్టినట్టు గుర్తుండి పోయింది
ఆ [illegible] వాడి పెళ్లి [illegible]
జరిగింది. అప్పటికి నా పెళ్లై
ఏణ్ణర్థం దాటింది. వాడి బలవంతం
మీద మే మిద్దరం ఆ ఊరు వెళ్లక
తప్పలేదు. రాత్రి పెళ్లనగా సాయంకాలం
నాలుగింటికి కాబోలు అక్కడికి చేరేం.
మూర్తి అని మా యిద్దరికీ ఫ్రెండు
వాడూ వచ్చాడు అక్కడికి. నేనూ మూర్తీ
కలిసి విశ్వంకోసం చూశాం. కనపళ్లేదు.
ఏగదిలోనైనా పడుకున్నాడేమో అని
ఊరుకున్నాం. పెళ్లికొడుకుని కొత్తగా
చూసేదేమిటి, పెళ్లికూతురు కంటపడినా
బాగుణ్ణే అనుకుంటున్నాం. ఆమాట విన్న
ఒక ముసిలావిడ 'బాబూ పెళ్లివారిల్లు
ంటూ విడిది యింటినుంచి నాలుగోయిల్లే
...నేను వాళ్లందర్నీ ఎరుగుదును. నాతో
రండి చూపిస్తాను' అని అక్కడికి తీసు
కెళ్లింది. 'మీరు ఆ కిటికీ దగ్గరుం
డండి బాబూ, సరోజ ఎక్కడుందో
చూసి నేనా గదిలోకి తీసుకొస్తాను' అని
లోపలికి వెళ్లింది. అరగంటయాక వచ్చి
'ఎక్కడుందో ఏమిటో, కనబడలేదురా
బాబూ...ఎవర్నడిగినా మాకు తెలీదన్నారు.
మరోలా అనుకోకండిరా కొడకల్లారా' అని
చక్కాబోయింది !

ముసల్దాన్ని తిట్టుకుంటూ ఏమీ తోచక
నేనూ మూర్తీ అలా ఊరు వెనకవైపు
నడిచాం. చిన్నగున్న మామిడితోట కన
బడితే ఆ కబురూ ంటూ కబురూ చెప్పు
కుంటూ అక్కడికి చేరేం. మూలగా
చాటుగా ఉన్నచోట వో దృశ్యం కంటపడి
నాలిక కరుచుకున్నాం.

గున్నమామిడి కట్టిన గుండ్రని
తోరణాల కింద, పచ్చని సూర్యకాంతి
కల్పించే చిత్రమైన నీడల ముగ్గుల
వేదికమీద వో అబ్బాయీ వో అమ్మాయీ
శుభముహూర్తం అంటే ఏమిటో ముందే
రుజువుచేసే ప్రయత్నంలో ఉన్నారు !

ఆ తర్వాత వాణ్ణి కలుసుకున్నప్పుడు
'వోరి గుండెలు దీసిన బంటూ ! ఎంత
సాహసివిరా నువ్వూ! తీరా ఆ పెళ్లికూడా
అయిపోతే రొమాన్సులో థ్రిల్ చస్తుందని
ముందే ముచ్చట తీర్చుకున్నావా...భేష్...
బ్రేవో' అని విశ్వాన్ని మూర్తి అభినం
దించాడు.

అయితే 'మాదాది పోతి మీ నాతి

ఓకే అని విశ్వం ఆ మూడోనాడే రుణాన్ని తీశాడు. మేం మొగాళ్ళం మర్నాడు పెళ్ళి భోజనాలయిపోయాక బస్సు లెక్కేశాంగాని కార్యంతంతు అయేదాకా బంగారాన్ని పంపకున్నారు. అలాంటి వేడుక వద్దని వాడెంత అల్లరిపెట్టినా వాళ్లవాళ్ళ శోభనం ఏర్పాటు చెయ్యక మానలేదు. ఆరాత్రి వాళ్ళిద్దర్నీ గదిలోకి పంపిన తర్వాత— పన్నెండుకో ఒంటిగంటకో సరోజా వాళ్ళ మేనత్తకి దగ్గు వచ్చిందిట, ఏదో మాత్ర వేసుకుంటేగాని అది తగ్గదుట. ఆ మాత్రలడబ్బీ ఏదో పెట్లో పెట్టేరుట. ఆ పెట్టి తాళంచెవి సరోజ మెడనున్న గొలుసుకి ఉండిపోయిందిట! కొంతసేపు తటపటాయించి, ఎంతకీ దగ్గు తగ్గక పోతే, మరింక మరో మార్గంలేక శోభనం గదితలుపు తట్టేరుట నెమ్మదిగా...

తలుపు వెంటనే తెరుచుకుంది. లోపల వేసి లేదు. అసలు లోపల వాళ్ళే లేరుట! పోంపేటకి కొద్ది మైళ్ళదూరంలో బారున ఉంది అది సముద్రతీరం. అక్కడ ఒకటోరకమైన గెస్ట్‌హౌస్ ఉందిట. పదకొండు దాటనిచ్చి ఈ పక్షులు అక్కడికి కారుమీద చేరుకున్నాయని కొందరు ముదిరిన బ్రహ్మచారి సీఐడీలు సేకరించిన సమాచారం!

ఉత్తరాలంటే లేవుగాని మా యిద్దరిళ్లలో ఎప్పుడే శుభకార్యాలు జరిగినా ఒకరి శుభలేఖ ఒకరికి అందుతూ ఉండేది. వీలయితే కలుసుకునే వాళ్ళం. ఓసారి మాఊళ్ళో ఆలిండియా ఫుట్‌బాల్ మ్యాచెస్ అయాయి. ఇద్దరూ వచ్చారు.

'అదేమిటి ఆ పసిగుడ్లని అక్కడ వదిలేసి వచ్చారా? పిల్లలేరీ?' అన్నాను ఆశ్చర్యపోతూ.

'ఏం మేము పిల్లలం కామా!' అంది ఆవిడ నవ్వుతూ

అలాగే ఉంది వాళ్ళ ప్రవర్తన చూడబోతే.

డబ్బంటే నాలుగు రూపాయలు బ్యాంకులో వేసుకోవచ్చు.

వయస్సు ఓ ఏటికో ఏడాది వెనక్కి వేసుకోలేరుగదా!

వాడా సిల్కుపైజామా ఏమిటి? ఆవిడగారు ఉల్లిపొరలాంటి ఆ చీరేమిటి?

మా అమ్మా, బంగారం లోలోపల

# నాకు నువ్వా...

పిసుక్కు చచ్చారు.

నాకేమిటి భయం నేను పైకే బుగ్గలు నొక్కుకున్నాను.

వాడు పకపకా నవ్వుతూ చెప్పిన జవాబు యిదీ:

'అప్పుడే ఏం చూశావు. వీ ఊరి చుట్టుపక్కల మా సరోకి చూపించవలసినవి చాలా ఉన్నాయి. రాత్రీ పగలూ అనకుండా మాలాంటి వాళ్ళు తిరిగే తిరుగుళ్ళకి ఆవారాలూ పిల్లలూ ఉన్న మీ లాంటి సామాన్య సంసార్లు తట్టుకోలేరు అందుకనే హోటల్ హాయ్‌హాయ్‌లో పుటప్ చేశాం. మీ యింట్లో దిగలేదని మరోలా అనుకోవద్దు. మిమ్మల్ని చూసిపోదామని వచ్చాం, అంతే. ఏం పెడతారో పెట్టండి—తిని పోతాం ఏం యిస్తారో యివ్వండి పట్టుకుపోతాం'

ప్రపంచంలో ఎవరికైనా మార్పుందిగాని నీకు లేదురా మహానుభావా! ఆనాడు మా జయప్రద పెళ్ళికివచ్చావుగా అప్పుడు చూళ్ళేదా యేం నీ చిత్రాలు! తెలిసి తెలిసి మళ్ళీ యిప్పుడు నిన్ను పిలిపించుకున్నందుకు నన్ను అనుకోవాలి! భుజం మీద బరువుగా చెయ్యిపడి తుళ్ళిపడ్డాను.

'నీ ఏకాకితనం పటాపంచలు కానూ! ఇక్కడట్రా ఉన్నావ్? నీకోసం వెతకలేక కళ్ళు పోతున్నాయి...ఒరే మళ్ళీముందుగా చెప్పలేదనుకునేవు, నే వచ్చి మూడ్రోజులు దాటిపోయింది. ఒకర్ని విడిచి ఒకరు ఉండడానికి అంతవరకే మాకు ఎగ్రిమెంటు... రేపొద్దుట చెక్కేస్తున్నాను' అన్నాడు.

'రేప్పొద్దుటవరకూ మీ సరో ఆగగలదా? ఇప్పుడే ఉడాయించు, ఇంకా జనతాకి టైముంది. వచ్చినపని అయిపోయిందిగా' అన్నాను కసిగా.

'అవును వచ్చినపని అయిపోయిన మాట నిజమే. ఏదీ ఆ చెయ్యి యిలా పారెయ్యి' నేను యిచ్చేలోగా వాడే కుడి చెయ్యి అందుకుని ఒక ఊపు ఊపి వదలి పెట్టేడు.

'కంగ్రాట్యులేషన్సురా పురుషోత్తం ... గర్వించవలసిన గుంటనాగమ్మని దించేవు. మీ వంశం ఉద్ధరింపబడేది నీ లాంటి మొగాళ్ళ మొహాలవల్ల కాదు, స్పోర్టివ్ స్పిరిట్ ఉన్న మీ సూర్యలాంటి వాళ్ళవల్లే...ఉన్నమాట అంటున్నాను, ఉడుక్కునేవు గనక'

'ఉద్ధరించారుగాని వాడూ నువ్వూ కలిపి, అసలు విషయం చెప్పు, వాడితో గట్టిగా చెప్పేనా ఆ సంగతి ఏమన్నాడేం?'

'పిట్టలరెట్టలు వర్షంలా కురిసే చీకటి వేళవుతోంది, ఈపాటికి యిల్లు చేరుకోమన్నాడు!'

ఆ రాత్రి భోజనాలయాక నా గదిలో కూచుని మళ్ళీ ఆ టాపిక్ ఎత్తేను

'ఒరే, యిప్పుడు మీ భార్యానికి పెళ్ళాం ఎందుకురా!' అన్నాడు నవ్వాపుకుంటూ. ఆ హాలికం మామూల్తంటే యిక నాకోపానికి అంతులేక పోయింది. ఒక్క దులుపు దులిపి వదిలిపెట్టేను!

'విశ్వం ... నువ్వు పెద్ద ఆఫీసరువి కావొచ్చు...మావగారివల్ల బోలెడ ఆస్తి నీకు కలసిరావొచ్చు...కష్టమేమిటో సుఖమేమిటో ఎన్నాళ్ళయినా నీకు ఒంటపట్టపోవచ్చు..ఎంతమాత్రం చేత అంతయూ అలాగే ఉంటావనీ, ఉండాలనీ భ్రమపడడం తప్ప ఏనాటికీ మన స్నేహం! ఇంతకాలమ్నుంచే నిన్నెరుగుదునని నా మనస్సువిప్పి నీ ముందు పెట్టేను. నాబాధ అర్థం చేసుకుంటావని, కుర్రాడికిచెప్పి మనస్సు మార్చేస్తావని గంపెడాశతో నిన్ను పిలిపించాను అందులో సినిమాటమీద వాడికి గురి ఎక్కువ. నువ్వేం చెప్పినా వింటాడని నీ ఆకతాయి తనం తెలిసికూడా నిన్ను రప్పించాను. ఒక్క ముక్క దాచకుండా నా మనసు నీముందు పరచి ఉంచాను. వాడితో నువ్వుకూడా తిరుగుబాటు చేసి ఏదో సమయంలో చెప్పవలసినవి నాలుగూ చెబుతావని ఆశించాను. ఇంట్లో క్రికెట్ ఆటా, క్లబ్‌లో బ్రిడ్జి ఆటావాడికి (ప్రాణం) తక్కువయ్యారనేనా నీకు రాసింది! మా అమ్మ బొత్తిగా ముసల్ది, లోకజ్ఞానంలేన్ది. సరే ఇల్లాలుకూ నాకూ ఎంత సయోధ్యవుందో నీకేం తెలియని విషయంకాదు. ఇక మిగిలిన పిల్లలు బొత్తిగా పసివాళ్ళు... ఏదో మార్గం చూపిస్తావని నమ్మకుని నీమీద ఆధారపడితే యిలాగేనా చేసేది విశ్వం! రేపొద్దున్న వెళ్ళిపోతానంటున్నావు...

ఆఖరికి ఈరాత్రి అడిగినా వేళాకోళం పట్టిస్తున్నావు. బాధపడుతున్న వాడితో పరిహాసాలాడడానికి నీకు న్యాయంకాదురా... ఎల్లకాలం నీలా పెళ్ళికొడుకులా అందరికీ జరగొచ్చు జరగక పోవచ్చు...'

'ఆపరా ఫూల్...చాలా కష్టపడ్డావు గాని అక్కడితో ఆపు...పురుషోత్తం... లోకంలో యిన్నిమార్పులు వచ్చాయి ఎన్నేళ్ళయినా ఒక్కలా ఉన్న నీ మనస్తత్వానికి పదివేళ్ళ జోడించడం తప్ప మరో మార్గం లేదురా నాతండ్రీ ..ఎవరికైనా నానోటితో నేను హితబోధలు చెయ్యడం నాగురించి నేను చెప్పకోడం బొత్తిగా నాకు కిట్టదురా...ఎవరికివారు కళ్ళు విప్పి, బుర్ర ఉపయోగించి తెలుసుకోవా లని నాకోరిక ... కాని ఏం చెయ్యను! ఇవాళ నీముందు నాపాలసీ మార్చుకోక తప్పలేదు నాగుప్పిట విప్పక జరిగేలా లేదు. కానియ్యి పైవాడివి కాదుగా! తెలిసో తెలియకో ఓమాట అన్నావు నువ్వు. అది విని నాజన్మ తరించిందిరా బ్రదర్! ఆనాడు పెళ్ళిరోజున మామిడితోటలో మా మొదటి కలయికను గుర్తించింది నువ్వే ఇప్పుడు—ఎప్పుడు— పెళ్ళయిన ముప్పై ఏళ్ళకి నీచేత మళ్ళీ 'పెళ్ళి కొడుకులా' ఉన్నాననిపించుకుంటున్నాను. నువ్విలా అన్నావని సరోకి చెప్తాను. ఇంతకన్న ఏం కావాలి మాకు!'

ఆమాట అంటూంటే వాడి కళ్ళనిండా నీళ్ళు నిండిపోయాయి. ఒక్కక్షణంలో ఉద్వేగాన్ని అపుకుని కళ్ళనీళ్ళు గబగబా తుడిచేసుకుని అడిగాడు.

'సరే ఒక్కటడుగుతాను. ఏమీ అనుకోకుండా చెప్తానంటేనే ... అయితే సరే చెప్పు. నీ వాడికి పెళ్ళాన్నితెచ్చే ప్రయత్నం చేస్తున్నావు, మంచిదే... తండ్రిగా నీ బాధ్యత ఎవరూ కాదన దగ్గదికాదు. కాని భర్తగా నువ్వు నిర్వహించిన తీరు ఎటువంటిదిరా? పెళ్ళాన్ని ఎలా చూసుకోవాలో నువ్వు నీ కొడుక్కి చూపిస్తున్న ఆదర్శం ఎలాం టిదిరా?'

ఎరక్కపోయి పిలిపించాను, మాయదారి గాడిద. కుర్రాణ్ణి వదిలి నన్ను పట్టించా డేం? అయినా ఏం ప్రశ్నయిది! ముప్ఫై ఏళ్ళై దేవుడాఅని కాపురంచేస్తున్నాను. పరాయి స్త్రీని కన్నెత్తిచూసి ఎరగను: నన్నడగవలసిందేనా యిది? ఎన్నేళ్ళు వచ్చినా మంచిమర్యాదా అన్నవి వదిలేసి పెళ్ళాన్ని వెంటబెట్టుకు తిరిగే ఈ ఆడంగి రేకులవెధవా నన్ను నిల దీసేది! ఆ మాటే అడిగేను.


'పెద్దకొడుకు పెళ్ళి చేద్దామను కుంటున్నావు. ఇంత ముఖ్యమైన విష యంలో నీకు ఇన్నాళ్ళు కాపురం చేస్తున్న నీ భార్య సంప్రదింపు అక్కర్లేక పోయింది. ఎవడ్నో పిలిపించి సలహా అడుగుతున్నావు సలహా సిగ్గులేక పోయిందిరా నీకు?' నా భావాలు జవా బుగా మారేదాకా వాడువ్యవధానం యివ్వలేదు.

'ఎల్లకాలం అందరికీ నాలా పెళ్ళి కొడుకులా జరగొచ్చు జరక్కపోవచ్చు అన్నావు. అందుకో పెళ్ళికొడుకులా జరగడం అన్నమాట మాత్రమే కరెక్టు. కాని అలా జరగడానికి అనుకూల పరి స్థితులు కల్పించుకోవడం కోసం ఏక్షణానికి ఆక్షణం మేం యిద్దరం ఎంత కృషి చేశామో, చేస్తున్నామో నువ్వు ఊహించ లేవు కూడా' ఆ ఆఖరివాక్యం చెబుతున్న ప్పుడు ఆత్మవిశ్వాసంతో వాడి కంఠం ఖంగని మోగింది. వాడి కళ్ళల్లో నేనెరగని వింతకాంతి ఏదో కనిపించింది.


'ఇంతకీ నీ కొచ్చిన ప్రత్యేకమైన ఆర్థికమైన యిబ్బంది ఏమిటో ఎంతా లోచించినా నా కర్థం కావడంలేదు. నిజానికి . మూడొందలు నువ్వు తెచ్చు కుంటూంటే ఆరొందలు నీ చేతిలో పెట్టే కొడుకు ఉండే నీలాంటి అదృష్టవంతు నికి ఏ కోటికొక్కరోగాని నోచుకుని ఉండరు. పోనీ యింటినిండా యిందరు జనం, అనా రోగ్యాలూ నేను ఊహించలేని ఖర్చులెన్నో నీ కుండవచ్చు. కాదనను. కాని ఇందు వల్ల అనురాగమనే ఐశ్వర్యం కొల్లగొట్ట బడడం అర్థంలేనిమాట. సంసారసుఖాన్ని రెండుచేతులా జుర్రిన వారికిగాని అందు లోని రుచి అర్థం కాదేమో.'

'ఇందులో కొత్తగా తెలుసుకోవలసిన దేముందిరా విశ్వం? అయినా మీగురించి నేను ఎరగం దంటూ ఏముంది? పెళ్ళికాక ముందునుంచే ఏకాంతమో ఏకాంతమో అవి మీ ఏడుపేదో మీరు ఏడుస్తున్నారు. లోకం ఏమైనా మీలోకం మీదే. రక్తంలో వేడి ఉన్నంతవరకు ఆలుమగల అను బంధానికి అంతకన్న అర్థమేముంది!' వాడు ఖస్సున లేచేడు, నేనేదో అక్కడికి కానిమాట అన్నట్టు.

'ఛ...ఎంత నీచంగా మాటాడేవురా పురుషోత్తం...ఎంత వెనకబడి ఉన్నావ్... ఇన్నాళ్ళు కాపురంచేసి నువ్వు తెలుసు కున్నది యింతేనా? భర్తకి భార్య అవసరం కేవలం కామపిపాస తీర్చుకునే వరకేనా? మొట్టమొదట్లో యువతీ యువకుల్ని కలిపేది ఉడుకురక్తం మాత్రమే కావొచ్చు. కాని ఒకచోట ఎల్ల కాలం నివసిస్తూ ఒకరి కష్టసుఖాలొకరు పంచుకుంటూ క్రమక్రమంగా మనో




ఆయుర్వేద శక్రసామ్రాట్



ఉచిత వివరములకు
శ్రీనాగార్జున మూలికా కుటీరం, తెనాలి-2
రైల్వేస్టేషన్ వద్ద రామాలయంవీధి.

వాయిదాల చెల్లింపు పై ట్రాన్సిస్టర్



4 బ్యాండ్ ఆల్ వరల్డ్ బాండ్ స్ప్రెడ్ "నేషనల్" ట్రాన్సిస్టర్ ఇప్పుడు నెలకు రు. 5 వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వ్రాయండి
AIR LINKERS (WAPM)
P. B. 719, New Delhi-1.

35సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ క్రో ఆసుపత్రి
గౌలిగూడ సయబస్‌డిపో ఎదుట,
హైదరాబాద్-12
ఆఫీస్ ఫోన్. 42870. ఇంటిఫోన్: 45426.

జ్యోతి కాజల్
మంచి గంధం కాటుక
నీమ్ మందార్
మందారమూనె
జీనత్ సెంటు



అమ్మా ఫార్మసీ * విజయవాడ-2


# నాకు నువ్వూ...

వికాసం చెంది పరిణతి చెందే పరిస్థితుల్లో విషయసుఖాలను మించిన మహత్తర బాధ్యతలెన్నో నిర్వహించాలనే సంగతి ఎప్పటికీ వాళ్ళకు తట్టదంటావా ?'

'ఒరే అబ్బీ...ఇలాంటి ఉపన్యాసాలు నీ సంగతి తెలీనివాడిదగ్గర యియ్యి, అంతో యింతో ఫలితం ఉంటుంది. మనో వికాసాలూ, మహత్తర బాధ్యతలూ, వో, మీ యిద్దర్నే చెప్పాలి. నాదగ్గర చెప్పకు. ఎలాగయితేనేం కన్నారు ముగ్గురు పిల్లల్ని...మీ నిత్యకేళీ విలాసాల ముందు భగవంతుడిచ్చే పిల్లలు కూడా బరువయిపోయారు మీకు. ఏ ఆపరేషను చేయించుకున్నారో ఏమో ... ఈ పదిహేనేళ్లయి చూస్తున్నాగా మరీ మీ విచ్చలవిడితనానికి పట్టపగ్గాలు లేకుండా పోతోంది. ఎవరికి తెలియదని ? అందుకే నాటికీ నేటికీ టింగురంగామని తిరుగుతున్నావు. ఎల్లకాలం ఆడుతూ పాడుతూ గడుపుతున్నావు. అదృష్టవంతుడివి పెట్టి పుట్టేవు. అనుభవిస్తున్నావు. మంచిదే .. అంతేగాని ఎవడో ఎరగని వాడిముందు చెప్పినట్టు నాదగ్గరే లెక్చర్లు దంచుతావేం !'

'పూర్తిగా పొరపాటు పడ్డావురా పురుషోత్తం...మేం ఏకాంతంకోరేదీ, మమ్మల్ని కట్టిపడేసేదీ వయసుపొంగు అని మాత్రమే నువ్వు యింకా భ్రమపడ్డం నా దురదృష్టం. ఏం చెయ్యను ! నీకెలా చెప్పాలో నాకు తేలీడంలేదు. పోనీ ఒకటి చెప్పా. మనిద్దరం యిప్పుడు ఎన్నో ముఖ్య విషయాలు మాటాడుకుంటున్నాం. మనిద్దరం తప్ప రెండోమనిషి, యిక్కడుండడం మనకి యిష్టంలేదు. అవునా ఎంచేత ? ఇలాంటి అవకాశంకోసం భార్యాభర్తలు ఎదురుచూడ్డం, అది కల్పించుకోడం తప్పంటావా ? తల్లి తండ్రులతో కూడా చెప్పడానికి కుదరనివి, పిల్లల ముందు అనడానికి వీల్లేనివీ అనేకమైన ఆత్మీయమైన విషయాలు ఆలుమగలకుంటాయి. వాళ్ళిద్దరూ తప్ప యింకా ప్రపంచంలో యింకెవరయినా వాళ్ళకా పరిస్థితిలో ద్రోహులే. ప్రపంచంలో [illegible] తనని మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తి ఒకరున్నారని గుర్తించడం అవసరం. అలాంటి ధన్యులవల్లే లోకం మరింత మనోహరమయేది. ఆ వ్యక్తి భార్యే అయితే అంతకన్న అదృష్టమేముంటుంది! నాకు నువ్వు నీకు నేనూ అని మనస్ఫూర్తిగా అనుకోగలిగిన భార్యాభర్తలే మొదట యింకా ప్రపంచం అనుకోగలుగుతారు. ఎందుకలా తెల్లమొహం వేస్తావ్ ? ఇంతకీ నేను సరోని ప్రత్యేకంగా గుర్తించింది ఎప్పుడనుకున్నావ్ ? మామిడిచెట్టు నీడనీ కాదు, సముద్రపొద్దు సరసనీకాదు !' విశ్వం ఆ సంఘటన చెప్పుకొచ్చాడు.

విశ్వంవాళ్ళు ఆరుగురు అన్నదమ్ములు అంతమంది తరవాత వాళ్ళింట్లో ఆడపిల్ల పుట్టింది. ఇరవై ఏళ్ళు బతికింది. ఆడుతూ పాడుతూ అపురూపంగా పెరిగిన పిల్ల టైఫాయిడ్ విషజ్వరంతో వెళ్ళిపోయింది. అందులో విశ్వందగ్గర ఆ అమ్మాయికి చేరిక ఎక్కువ...వాణ్ణి పట్టుకోడమే కష్టమైపోయింది.

అప్పటికి ప్రభాకర్ మూడేళ్లవాడు. ఆ తరవాత సరోజకి పుట్టినపిల్ల సుధ నెలగుడ్డు. ఆ కబురు తెలిసేవేళకి సరోజ పుట్టింట్లో ఉంది. కబురు తెలిసిన మరుక్షణం తల్లిని తీసుకుని విశ్వంవాళ్ళ ఊరుకి వచ్చింది.

'అప్పుడు సరో ఏం చేసిందనుకున్నావ్ పురుషోత్తం! మా మంచం చుట్టూ ఎంతోమంది ఆడామొగా పరామర్శకి వచ్చినవాళ్ళు కూచుని ఉన్నారు. ఉంటేనేం—ఆవిడ వచ్చింది నాకోసం. ప్రభాకర్‌ని అక్కడ ఉండమంది. ఆ పసికందుని వాళ్ళమ్మ ఒడిలో పడుకోబెట్టింది. నన్ను డాబామీదకి రమ్మని సంజ్ఞచేసింది. తనకేం శక్తి ఉందని! బాలింతరాలింకా ... ఒక్కొక్క మెట్టూ నన్నే ఆసరాగా పట్టుకొని ఎక్కింది. డాబామీద చేరేక నన్ను ఒళ్ళో పడుకోబెట్టుకుంది. నా కన్నీళ్ళు తుడుస్తూ కూచుంది. నమ్ము నమ్మకపో ఒక్కమాట మాటాడ లేదు ! 'నే నెంత దూరం నుంచయినానరే, ఎంత కష్టాల్లో పరిస్థితుల్లో ఉన్నానరే మీకోసం బయలు

దేరి వస్తానని; కారణం ఏమిటో తెలుసా? నేను...మీకింకా...ఉన్నాను!' ఆ చూపులో ఇంతటి ఆర్ద్రతా ఆప్యాయతా అనిపించింది నాకు. అంత దుఃఖంలోంచి ఇట్టే తేరుకున్నాను.'

ఆశ్చర్యంగా వాడు చెప్పేది వింటూ కూర్చోడంతప్ప ఏం చెయ్యాలో ఏం అనాలో నాకు బోధపడలేదు.

'ఆరోజుమొదలు నాకు లోకం మరింత కొత్తగా గొప్పగా కనిపిస్తూ వచ్చింది. సరోజ ప్రసాదించిన ఆ మధురమైన ఆలోచనల బలంతో యింకా ఇంకా ఎదిగి ఈ జీవితం ఒక నిత్యక్రీడారంగం చేసుకున్నాను. 'నాకు నువ్వే కాదు, నీకు నేనూ ఉన్నాను మరి!' అని రుజావు చేసేదాకా ఎదిగేను. అది కూడా ఎలా జరిగిందో చెబుతాను విను. సుధని ప్రసవించినప్పుడే సరోకి గుండెజబ్బు ఒకటి పట్టుకుంది. ఆ తరవాత మూడేళ్ళకి బేబీని కడుపుతో ఉన్నప్పుడు అది మళ్ళీ బాగా ఎక్కువైంది. అసలు పురుడయ్యాక సరో బతుకుతుందని మేమెవరం అనుకోలేదు. రాయవెల్లూరు ఆసుపత్రిలో మూణ్ణెల్లు ట్రీటుమెంటు అయ్యాక మళ్ళా మనుషుల్లో పడింది. అయితేనేం గుండెజబ్బు ఏమాత్రం తగ్గలేదు. ఆ సందర్భంలోనే డాక్టరా దారుణమైన వార్త చెప్పడం జరిగింది'

'ఏమిటది?' అన్నాను వణుకుతూ.

'చెప్తాను. నన్ను అడ్డుపెట్టక చెప్పేది చెప్పినట్టు విను. గుండెలు బద్దలయ్యే ఆ సత్యం విని గుడ్లనీరు కక్కుకుని అక్కడే ఎంతసేపో కూలబడిపోయాను. కాని తేరుకో గలిగేను నాకా శక్తియిచ్చింది సరోనే మరి. మాతోకూడా వచ్చిన పనిమనిషికి ముగ్గురు పిల్లల్నీ అప్పజెప్పేను. తెలిసిన ఫ్రెండు కారుంటే అడిగి తీసుకున్నాను. సరోజని తీసి కెళ్ళేను. ఊరి చివరవరకూ అలా పోనిస్తూనే ఉన్నాను. ఎంతవరకు అనుకున్నావ్? సరిహద్దులు లేనంతగా భూమీ, ఆనంత మవిపించేంతగా ఆకాశమూ చేతులూ చేతులూ కలుపుకున్న చోటికి. అక్కడ ఆపేను. వెనక సీట్లోకి వచ్చేశాను, సరోజపక్కకి. అలా, ఎంతోసేపు కూచున్నాం. తన చెయ్యి నేను గట్టిగా పట్టుకున్నాను. ఏమన్నానో తెలుసా? 'నా సరో...నా చేతిలో వేడి ఉన్నంతవరకు నేనిలా నీకు ధైర్యం చెబుతూనే ఉంటాను సుమా! ఎందుకూ కంట తడిపెడతావ్? 'ఏ దూలమో వెన్నుమీదపడి నేనే యిలా అయితే నువ్వేం చేసేదానివి మరి!'

డాక్టరు చెప్పిన విషయమేమిటో అప్పుడు చెప్పేడు విశ్వం.

దాంపత్య జీవితానికి ఆమె యిక అనర్హురాలట!

నా నెత్తిన పిడుగుపడింది. పదిహేనేళ్ళ కిందట, అంటే విశ్వానికి ముప్ఫై ఏడూ అతని భార్యకి ఏ ముప్ఫై రెండో ఉండగా ... అంత నడివయస్సులోనే వాళ్ళ ఇంద్రియ సుఖం నాశనం అయిపోయిందా! అప్పట్నుంచి యిప్పటి వరకూ వాళ్ళు ప్రతిక్షణం ఏకాంతాన్ని యింకా యింకా కోరేది ఈ విధమైన సుఖంకోసం కానే కాదా! వాడి రెండు చేతులూ పట్టుకున్నాను.

'విశ్వం! నువ్వెందుకొచ్చావో నిన్నెందుకు పిలిపించానో పూర్తిగా సఫలమయిందిరా బ్రదర్! నీ కబుర్లంటే మా సూర్యానికి ప్రాణం. పక్క గదిలోంచి వింటూనే ఉంటాడు. మీ ప్రేమకథ వింటే వెంటనే సహచర్ని వెదుక్కోవాలని ఎవరికుండదు!'

'లేమరా...అడిగావు కాబట్టే యింతగా నీకు చెప్పవలసి వచ్చిందిగాని, ఎవరికీ బోధించడంగాని మార్చే ప్రయత్నం చెయ్యడంగాని నాకు యిష్టం లేదు. సూర్యాన్నీ బృందాన్నీ ఎప్పుడో సినిమాకి పంపేశాను. పెళ్ళాడ్డంవల్ల ఏదో పెద్ద బరువుని మోస్తున్నట్టు మనం పిల్లల ముందు తేలిపోక, ఎన్నేళ్ళయినా ఆడుతూ పాడుతూ గడపవచ్చని సూచించ గలిగితే, అందులో ఆదర్శం ఆంతర్యం ఏమిటో వాళ్ళే పోల్చుకోగల పరిస్థితులు సృష్టిస్తే, పెళ్ళిపేరు చెబితే పరిగెత్తరు. చేసుకున్నాక ఎందుకు చేసుకున్నాంరా అని ఏడవరు, ఏమంటావ్?' అని ముగించాడు. అభిమానంతో వాడి భుజంమీద చెయ్యివేశాను. ●

